01ATP21_01ATP21.qxd 21-03-2023 PM 11:00 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 22 మార్చి 2023 పేజీలు : 04

# ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన లోకేష్ పాదయాత్ర

## - వేలాదిగా వెంట నడిచిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు - లోకేష్ పాదయాత్రతో టీడీపీలో నూతన ఉత్సాహం



పాదయాత్రలో అభివాదం చేస్తున్న నారాలోకేష్

**నల్లమాడ మార్చి 21 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం కదిరి నుంచి ప్రారంభమై నట్టమాడ మండలం పులగంపల్లి మీదుగా ఓడీసీ మండలం వనుకువారిపలి వరకు 14కిలోమీటర్ల పొడవునా కొనసాగింది. ఉదయం 10-45గంటలకు కదిరి వద్ద పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ ముత్యాలచెరువు గ్రామ సమీపాన ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి మద్యాహ్నాం చేరుకున్నారు. ముత్యాలచెరువు వద్ద పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలంలోకి చేరుకోగానే అక్కడే వేచి ఉన్న మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నారాలోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. అక్కడికి సమీపంలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో మధ్యాహ్నాం 3గంటల వరకు లోకేష్ విశ్రాంతి తీసుకున్నారు. మధ్యాహ్నాం 3గంటలకు తిరిగి పాదయాత్ర ప్రారంభించిన లోకేష్ పులగంపల్లి క్రాస్‌కు చేరుకోగానే మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ యంత్రం సాయంతో గజమాలతో లోకేష్‌కు సత్కరించారు.



పాదయాత్రలో పాల్గొన్న యువత

పులగంపల్లిలో ముస్లీం మహిళలతో సంభాషించిన లోకేష్ స్వయంగా వారితో సెల్ఫీలు తీసుకున్నారు. అక్కడి నుంచి మిట్టపల్లికి చేరుకొని అక్కడ వికలాంగులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగుల సమస్యలు అన్నీ పరిష్కరిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అక్కడినుంచి పాదయాత్రగా వనుకువారిపల్లి సమీపాన ఏర్పాటు చేసిన బస కేంద్రానికి లోకేష్ చేరుకున్నారు. లోకేష్ వెంట మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపి నిమ్మలకిష్టప్ప, ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరాం, సామకోటి ఆదినారాయణ, పెదరాసు సుబ్రమణ్యం, వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, సంగా సుధాకర్, యా మువ నాయకుడు జగిలేటి మహేష్, సలాం, బుట్టినాగభూషణం నాయకుడు, పుట్లరవి, మైలేశంకర్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు. దారి పొడువునా లోకేష్‌ను చూసేందుకు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు యువత ఆసక్తి చూపారు. యువత కేరింతలు, డప్పు వాయిద్యాలు, కార్యకర్తల నినాదాల నడుమ పాదయాత్ర ఆధ్యాంతం ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. లోకేష్ పాదయాత్ర విజవంతం కావడంతో టీడీపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన మాజీ మంత్రి పల్లె

## -ఓడిసి మండలంలో బస చేసిన లోకేష్ -విడిది కేంద్రంలోనే ఉగాది వేడుకులు



నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ మంత్రి పల్లె



నారాలోకేష్‌తో పాటు పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తిటౌన్, మార్చి 21, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధనా కార్యదర్శి నారాలోకేష్‌కు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. అశేష జనవాహినితో లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం మధ్యాహ్నాం 03:40 గంటలకు పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం పులగంపల్లి వద్దకు చేరుకుంది. నియోజకవర్గంలోని పులగంపల్లి నుండి ఓబుళదేవర చెరువు మండలంలోని మసకవారిపల్లివద్ద సాయంత్రం 05:00 గంటలకు పాదయాత్ర ముగిసింది. పుట్టపర్తి నియోకవర్గంలో నాలుగు కిలోమీటర్ల పాదయాత్రం గంటా 20 నిమిషాల పాటు సాగింది. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి తరలివచ్చిన తెదేపా నాయకులు ఘనస్వాగతం పలికారు. పల్లె రఘునాథ్ రెడ్డి వేదపండితులు, వేదమంత్రాలతో ఆశీస్సులు అందించి నారా లోకేష్‌కు స్వాగతం పలికారు. క్రేన్ ద్వారా గజమాలతో నారాలోకేష్‌ను సన్మానించారు. వేలాది మంది తెదేపా నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొనడంతో రహదారి పసుపుమయం అయ్యింది. నియోజకవరగనంలోని సాగిన నాలుగుకిలోమీటర్ల పాదయాత్రలో నాయకులు సంగా సుధాకర్ తన అభిమానులతో కలసి స్వాగతం పలుకగా, పుట్టపర్తిమున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ పి.సి.గంగన్న మార్గమధ్యంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పాదయాత్రలోకేష్‌కు మహిళలు మంగళహారతులతో స్వాగతించారు. ఉమ్మడి జిల్లాలో ప్రధాన వాణిజ్యపంట అయిన వేరుశన పంట సాగు వల్ల గత 10 సంత్సరాల నుండి ఆర్థికంగా నష్టపోతున్నామని, ప్రభుత్వం వేరుశనగ రైతులను ఆదుకునే విధంగా మీరు పోరాడాలని పలువురు గ్రామస్తులు ఆయనకు విన్నవించారు. తెదేపా ప్రభుత్వ హయాంలో రైతులకు సబ్సిడీతో కూడిన పరికరాలు విరివిగా అందేవని, ప్రస్తుతం ప్రభుత్వం వాటిని రద్దు చేయడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని రైతులు లోకేష్‌కు విన్నవించారు. 49వరోజు పాదయాత్ర 12.5 కిలో మీటర్లు జరుగగా, నేటికి పాదయాత్రం 625 కిలోమీటర్లకు చేరింది. 22, 23, 24 తేదీలలో లోకేష్ తన పాదయాత్రకు విరామం ప్రకటించి మూడు రోజుల పాటు మసక వారిపల్లి విడిది కేంద్రంలో బసచేయనున్నారు. తిరిగి 25వతేది పుట్టపర్తి నియోజకవర్గంలోని వణుకువారిపల్లి నుండి తన పాయత్రను పునఃప్రారంభించనున్నారు.

# విద్యార్థుల్లో రక్తహీనత లోపాన్ని తగ్గించేందుకే రాగిజావ పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



ముఖ్యమంత్రితో ముచ్చటిస్తున్న విద్యార్థిను ధనుశ్రీ



రాగిజావ పంపిణీని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఆర్‌జె.రత్నాకర్‌లు

**కొత్తచెరువు,మార్చి 21, ప్రభాతవార్త**

ప్రభుత్వం పాఠశాలల విద్యార్థుల్లో రక్తహీనత లోపాన్ని తగ్గించేందుకే శ్రీసత్యసాయిసెంట్రల్ ట్రస్ట్ సౌజన్యంతో రాగిజావ పంపిణీ చేస్తున్నదని, తద్వారా విద్యార్థులు సత్యసాయి ప్రసాదంగా రాగిజావ స్వీకరించి నరనరాల్లో మానవతా విలువలను పెంపొందించు కోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. మంగళవారం తాడేపల్లి గూడెం సిఎం క్యాంపు క్యార్యాలయం నుండి ఉదయం 11 గంటలకు వర్చువల్ విధానం ద్వారా జగన్న గోరుముద్ద పథకానికి అనుసంధానంగా రాగిజావను ఉదయం పూల బడిపిల్లలకు అందించడాన్ని ప్రారంభించే బృహత్తర కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రమైన కొత్తచెరువులోని జడ్పిబాలుర ఉన్నత పాఠశాలయందు ప్రప్రథమంగా ఈ కార్యక్రమాన్ని వర్చుల విధానం ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రభుత్వం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సౌజన్యంతో వారానికి మూడు రోజులు మంగళవారం, గురువారం, శనివారం విద్యార్థులకు అందించనున్నరాగిజావ పంపిణీకార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, జడ్పి ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, డిఇఓ మీనాక్షి, ఎడిసిసి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, ఆర్‌డిఓ భాగ్యరేఖ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఆర్.జె.రత్నాకర్, ఎంపి గోరంట్ల మాధవ్‌తో పాటు మరో విద్యార్థి ధనుశ్రీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ముచ్చటించారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 2,034 పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద కార్యక్రమం అమలౌతోందని, ఈ పథకం క్రింద వారానికి

మిగతా 2 లో...

# నారా లోకేష్ యువగళం పాదయాత్రకు జననీరాజనం



పాదయాత్రలో ప్రజలతో మమేకమైన లోకేష్

- 49వ రోజుకు చేరుకున్న నారా లోకేష్ సుదీర్ఘ పాదయాత్ర
- 625 కిలోమీటర్ల పాదయాత్రలో అలుపెరగని బాటసారికి అడుగడుగునా అంతులేని ప్రజాదరణ
- మాజీ మంత్రి పల్లె ఆధ్వర్యంలో పాదయాత్ర ఆసాంతం పసుపుమయం

**ఓబుళదేవరచెరువు, మార్చి 21, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజలు ఇస్తున్న ప్రతిస్పందనల హోరులో విజయతీరాల అంచునకు వారధిలా మారింది. నారా వారసుని యువగళం పాదయాత్రకు మంగళవారం జనప్రభజంనం, జననీరాజనం, జనప్రవాహహోరుతో కదిరి,పుట్టపర్తి నియోజకవర్గాలకు చెందిన ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా మణులు మమేకమై లోకేష్ వెంట మొక్కవోని దీక్షతో ఆయన వెంట పాదయాత్రలో నడిచి తమవంతు సహకారం అందించారు. కదిరి నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి చేసుకున్న లోకేష్‌బాబు అనంతరం పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని పులగంపల్లి, మిట్టపల్లి గ్రామాలకు మంగళవారం పాదయాత్రలో భాగంగా ప్రజల వెంట పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె ఆధ్వర్యంలో

మిగతా 2 లో...

# మనకు ప్రజా జాతీయ వాదం అవసరం

## - ప్రశ్నించే గొంతుకల అణచివేత చర్యలు - బిజెపి ప్రభుత్వం మహిళా స్వేచ్ఛని అణచివేస్తోంది

## - సదస్సులో సిపిఎం పాలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు వెల్లడి



సభలో మాట్లాడుతున్న సిపిఎం నేత బివి.రాఘవులు



దివంగత కవి సింగమనేనికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న బివి.రాఘవులు, తదితరులు

**అనంతపురం, మార్చి 21 ప్రభాతవార్త బ్యూరో**

మెజార్టీ సాంస్కృతిక వాదం దేశ సమగ్రతకు, మనుగడకు ప్రమాదకరమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పేర్కొన్నారు. సింగమనేని నారాయణ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం స్థానిక లలితకళాపరిషత్ హాలులో " సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో సవాళ్లు-ప్రశ్నించే గొంతుకల అణచివేత" అన్న అంశంపై సింగమనేని నారాయణ స్మారక కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. కమిటీ కన్వీనర్ ఎస్ఎం బాషా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముందు సింగమనేని నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బివి రాఘవులు ప్రసంగించారు. భారతదేశం భిన్నమైన సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైందని తెలిపారు. ఒకరి అభిప్రాయాలను మొరకరు గౌరవించుకుంటూ భారత రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకునేది ప్రజా జాతీయ వాదం అవుతుందని పేర్కొన్నారు. అయితే దేశంలో ప్రస్తుతం భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. మెజార్టీ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను అందరిపైనా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ఇది ఆందోళనకరమైన అంశమన్నారు. ఒక మత విధానాలకు అనుగుణంగా తక్కిన అన్ని మతాల వారు అనుసరించాలన్న విధానం సరైంది కాదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ఇదే రకంగా మతోన్మాద విధానాలను అమలు చేసేందుకు ప్రజల మధ్య విభజన తీసుకొస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలను ప్రశ్నించే, వ్యతిరేకించే వారిపై నియంతృత్వాన్ని ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ విధానాలు ఇదే రకంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తూపోతే దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లక తప్పదని హెచ్చరించారు. ప్రపంచ చరిత్ర ఇదే చెబుతోందని గుర్తు చేశారు. యుగస్లావియా, సోవియట్ యూనియన్ తదితర దేశాలు

మిగతా 2 లో...

# జగనన్న గోరుముద్ద కింద రాగిజావ పంపిణీ ప్రారంభం

## - జిల్లాలో 1,698 పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద కింద 2,07,550 మంది విద్యార్థులకు లబ్ది - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



విసికి హాజరైన జెసి, డిఇఓ, డిప్యూటీ మేయర్లు



విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్న డీఈఓ ఎం.సాయిరాం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం వర్చువల్ విధానం ద్వారా జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం అందించడంలో బడిపిల్లలకు ఉదయం పూట రాగిజావ అందించడాన్ని ప్రారంభించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ విసికి స్థానిక కలెక్టర్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, డీఈఓ ఎం.సాయిరాం, ఏడి ఎస్.కృష్ణయ్య, డిప్యూటీ డీఈఓ పద్మప్రియ, ఎండిఎం కోఆర్డినేటర్ ముస్తక్ అహ్మద్, టిఎంఎఫ్ కోఆర్డినేటర్ ఎన్.పాండురంగ, ఏఎస్ఓ గురువుని కృష్ణ, ఏపిఓలు నారాయణస్వామి, నాగరాజు, శ్రీనివాసులు, సూపరింటెండెంట్ సరళకుమారి, రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లాలో 1,698 పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమం అమలు అవుతోందని, ఈ పథకం కింద ప్రతిరోజు 2,07,550 మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నారన్నారు.

**రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఈఓ :** నగరంలోని రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నాం రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని డీఈఓ ఎం.సాయిరాం ప్రారంభించారు. విద్యార్థులకు డీఈఓ స్వయంగా గ్లాసులు పోసి ఇవ్వడం జరిగింది. అదే విధంగా డీఈఓ, ఎడి కృష్ణయ్య, డీవైఈఓ పద్మప్రియ, ఎంఈఓ వెంకటస్వామి, ఎండిఎం విభాగం ఉద్యోగులు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, కార్పోరేటర్, స్కూల్ కమిటీ ఛైర్మన్‌లు స్వయంగా రాగిజావ తాగి నాణ్యతను పరిశీలించారు. చాలా బాగా ఉందని ప్రతిరోజు ఇదే విధంగానే తయారు చేయించాలని డిఇఓ ఆదేశించారు.

# ఒకే పర్మిట్‌పై రెండు బస్సులు

**- అయోమయంలో ప్రయాణికులు.. చోద్యం చూస్తున్న అధికారులు**

**బొమ్మనహాళ్, మార్చి 21 ప్రభాతవార్త :** మండలం మీదుగా బళ్లారి, కళ్యాణదుర్గంకు తిరుగుతున్న ప్రైవేట్ బస్సులు ఒకే పర్మిట్ మీద రెండు బస్సులు తిరుగుతూ ప్రయాణికులకు అయోమయంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. ఒకే బస్సు ఒకే పర్మిట్, ఇద్దరు ఓనర్లు నాకు అనుమతి ఉందని.. నాకు అనుమతి ఉందని పోటీ పడి బస్సులు నడుపుతున్నారు. ఒకే పర్మిట్‌పై రెండు బస్సులు ఎవరు ఒరిజినల్.. ఎవరు నకిలీఅని నిర్ధారణచేయాల్సిన సంబంధతఅధికారులు మౌనం వహించడంపై స్థానికులు పలు విధాలుగా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రైవేట్ బస్సులను పరిశీలించి నిజ నిర్ధారణ చేసి ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కంచె చేనుమేస్తే కావలి ఎవరన్న రీతిలో అధికారులు పట్టించుకోకపోవడంతో మరికొంత మంది నకిలీలు పుట్టకొచ్చి ప్రయాణికులను ప్రభుత్వానికి మోసంచేసే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పర్మిట్ నమోదు అయినట్లు ఒకే అనుమతి ఉండగా అదే పర్మిట్‌పై మరొక ప్రైవేట్ బస్సు అనుమతి ఎలా మంజూరు చేస్తారని ఇది సాధ్యమేనా.. అనుమతులు పరిశీలించక పోవడం, అధికారులు ఫీల్డ్‌కు రాకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, వీటిపై జిల్లా అధికారులు స్పందించి నిజానిజాలు పరిశీలించి ఎవరి వద్ద ఒరిజినల్ ఉంటుందో వారిని రహదారిపై నడిపే అర్హతలు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# వీధిలైట్ల ఏర్పాటు


వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**శెట్టూరు, మార్చి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మణపల్లి గ్రామ పంచాయితీలో స్థానిక సర్పంచు ఎంపిటిసి, స్థానిక వైసిపి నాయకులు అందరూ కలిసి గ్రామంలోని వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉగాది పండుగను పురస్కరించుకుని వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు ఎటువంటి ఇబబ ంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో తాము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, వన్నూరుస్వామి, విరుపాక్షి పాల్గొన్నారు.

# గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి ప్రిన్సిపాల్ పుష్పావతి




**బ్రహ్మసముద్రం మార్చి 21 ప్రభాత వార్త, :** డాక్టర్ బిఆర్ అంబెద్కర్ గురుకులం బ్రహ్మసముద్రంలో 2023-24 సంవత్సరంకు గాను 5వ తరగతి,ప్రథమ ఇంటర్ మీడియట్‌లో ప్రవేశానికి ధరకాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పుష్పావతి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ఆశక్తిగలవారు నాల్గవ తరగతి చదువుతున్న ఎస్సీ,యస్‌టి, బీసి,ఓసి విధ్యార్థులు 5వతరగతి,ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరంకు అన్‌లైన్‌లో ఈ నెల 24లోపు ధరకాస్తు చేసుకోవాలని తెలిపారు వివరాలకు 9666594890,9398556099 ఫోన్ నెంబర్‌లకు కాల్‌చేసి సంప్రదించగలరని తెలిపారు

# రాగిజావతో విద్యార్థులకు పోషకాలు అందుతాయి జడ్‌పిటీసి ప్రభావతి


రాగిజావ పంపిణీ చేస్తున్న జడ్‌పిటీసి


**బ్రహ్మసముద్రం మార్చి 21 ప్రభాతవార్త, :** రాగిజావతో రక్తహీనత దూరమై పోషకాలు విధ్యార్థులకు అందుతాయని జడ్‌పిటీసి ప్రభావతి అన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక హైస్కూల్‌లో విధ్యార్థులకు రాగిజావ పంపిణి చేసిన జడ్‌పిటీసి మాట్లాడుతూ ఏప్రభుత్వం చేయలేనంతగా విధ్యార్థులకు వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం పిల్లలకు విధ్యా విదానంగా అనూహ్య మార్పులు చేసి విధ్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేకలు మార్చిన ఘనత మన ప్రియతమనేత జగన్ అన్నకే దక్కుతుందని అన్నారు.అనంతరం విధ్యార్థులను రాగిజావ రుచిగావుందాఅని అడిగితెలుసుకొన్నారు విధ్యార్థులు రాగి జావను తాగి రక్తహీనతను దూరం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మెన్ మారెక్క,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.మండలంలోని వేపులపర్తిలో మండల కన్వీనర్ బసవరాజు, కాంగో మంజునాథ విధ్యార్థులకు రాగిజావ పంపిణి చేశారు.పోలేపల్లిలో సర్పంచ్ శెట్టిగారి మంజునాథ విధ్యార్థులకు రాగిజావ పంపిణి చేశారు

# పోషణ్ పక్వాడాపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సిడిపిఒ

**లేపాక్షి, మార్చి 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ పక్వాడ్‌పై ఐసిడిఎస్ సిడిపిఒ రెడ్డిరమణమ్మ బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ ఈ నెల 25 నుండి ఏప్రిల్ 3వతేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బాలికలు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పసుపుపచ్చని పండ్లు తినాలన్నారు. అదేవిధంగా నులిపురుగుల నివారణ కోసం మాత్రలు పంపిణీ చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ నీలిమ, సూపర్‌వైజర్ జయమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదర్శ భారతి బ్యాంకు ఆధ్వరంలో పప్పు శనగ విక్రయ కేంద్రం


పప్పు శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కణేకల్లు, మార్చి 21 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా పప్పుశనగ పండించిన రైతులకు గిట్టిబాటు ధర కల్పించాలన్న ఉద్దేశ్యంతో సీయం జగన్ ఆదేశాలమేరకు కణేకల్లు మండల కేంద్రంలో ఆదర్శ భారతి బ్యాంకు ఆధ్వర్యంలో రైతులు పండించిన పప్పు శనగ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదర్శ భారతి బ్యాంకు ఎండి మనోహర్ బ్యాంకు అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి , తిమ్మసముద్రం కేశవరెడ్డి, టౌన్ మండల కన్వీనర్ చిక్కన్న, ఆది సద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, పవన్ కళ్యాణ్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, హనుమంతరావు, ఎం. ఖాజా , ఎంపిటిసి వన్నూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ భారతి బ్యాంకు అధ్యక్షులు ఎండి మనోహర్, తిమ్మసముద్రం కేశవరెడ్డిలు పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు పండించిన పప్పు శనగకు క్వింటాళ్లకు ధర :రూ. 5,535 లు మద్దతు ధరతో ఆదర్శ భారతి బ్యాంకు సొసైటి ద్వారా కొనుగోలు చేసుకోవడం జరుగుతుందన్నారు. కావునా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాగిజావతో విద్యార్థులకు ఆరోగ్యం


విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న రాళ్ళ తిమ్మారెడ్డి

**డి.హిరేహాళ్ మార్చి 21 ప్రభాతవార్త :** రాగిజావతో విద్యార్థుల్లో రోగనిరోదకశక్తి పెరిగి ఆరోగ్య వంతులుగా ఉంటారని ఎండాకాలం ఇది చిన్నారుల్లో వేడిని తగ్గించి వారిలో శీతలాన్ని పెంపొందిస్తుందని మండల సచివాలయా కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి తెలిపారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో బాగంగా రాగిజావ పంపిణీ చేశారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ గోరుముద్దతో పాటు నాణ్యమైన రాగిజావ అందించడంవల్ల విద్యార్థుల్లో పుష్టికరమైన పౌష్టికాహారం పెరిగి ఆలోచనా సరళిలో మార్పులు సంభవించి చదువులో ముందడుగు వేస్తారని ఆయన పేర్కొన్నారు. విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని గుర్తించిన మన సిఎం జగన్ మెహన్ రెడ్డి విద్యార్థుల విద్యభ్యాసంకు అనుకూలమైన వాతవరణం కల్పిస్తూ అదే సమయంలో పౌష్టికాహారం అందించి మేదాశక్తిని పెంపొందేందుకు చేయూత నిస్తున్నారని ఆయన సుదుద్దేశంను విద్యార్థులు సద్దినియోగం చేసుకోవాలని రాళ్ళ తెలిపారు. ఎంఈఓ తిమ్మప్ప అందించిన వివరాలమేరకు మండలంలోని 48 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 7782 మంది విద్యార్థులకు రాగిజావ అందించినట్లు చెప్పారు. ఇందులో గొడిసెలపల్లి ఉన్నత పాఠశాల మివ్యాకమిటి చైర్మెన్ బోయ వన్నూరుస్వామి, వైకాపా శ్రేణులు దేవరాజు, మల్లికార్జున, జ్ఞానమూర్తి తదితరులు పాల్గొన్నారు.


డి.హిరేహాళ్ ఎస్సీ కాలనీలో విద్యార్థులకు రాగిజావ ఇస్తున్న దృశ్యం

# ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


గ్రామదేవత దురుగమ్మ అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

**డి.హిరేహాళ్ మార్చి 21 ప్రభాతవార్త :** కొత్త సంవత్సరం ఉగాదిని పురస్క రించుకుని గ్రామ దేవత దురగమ్మ అమ్మవారిని ఆన వాయితీ ప్రకారం ఘనంగా ఊరేగించారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం హెచ్.ఎస్. తండ గ్రామంలో గ్రామస్థులు సిద్దేష్‌నాయక్, నరసింగ్‌నాయక్ గ్రామ పెద్దల సహకారంతో ఘనంగా ఊరేగించారు. అదే పంచాయతీ గ్రామమైన మలపనగుడి గ్రామానికి చెందిన గ్రామదేవతను సర్పంచు రుద్రేష్ ఆధ్వర్యంలో పూజారులు, గ్రామపెద్దలు అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అంకరించి సాంప్రాయబద్దంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో హెచ్.సిద్దాపురం గ్రామంలో బుధవారం అమ్మవారి కార్య క్రమాలు చేపట్టనున్నారు. ఉగాది అమావాస్య రోజున అమ్మవారిని ప్రత్యేకాలంకరణతో మలపనగుడి, హెచ్.ఎస్.తండ, హెచ్.సిద్దాపురం గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకెళ్తారు. అమ్మవారి ఊరేగింపు అనంతరం భక్తులకు హెచ్.ఎస్.తండలో సిద్దేష్‌నాయక్ భజన సౌకర్యం కల్పించారు. ఈ ఆచారం ఆనవాయితీగా వస్తున్నట్లు వారు తెలిపారు.

# వైసిపిపై ప్రజల్లో అసంతృప్తి

**-నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో తరలిన పురం శ్రేణులు -ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాల అనంతరం నూతనోత్సాహం**


పాదయాత్రకు తరలివెళుతున్న టిడిపి శ్రేణులు

**చిలమత్తూరు, మార్చి 21 ప్రభాత వార్త :** ప్రజల్లో అధికార వైసిపి పార్టీపై అసంతృప్తి నెలకొందని, ఈ మాదిరిగానే పట్టభద్రులు ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు ఓటేసి గెలివించడం శుభపరిణామమంటూ టిడిపి మండల అధ్యక్షులు రంగారెడ్డితో పాటు పలువురు సీనియర్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌కు మద్దతుగా భారీ సంఖ్యలో హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. నారా లోకేష్ కుమారుడు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం మెయిన్ రోడ్డు అంతటా పసుపు దళం కిక్కిరిసడంతో పాటు ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయాలు సాధించడం నూతనోత్సాహంతో యువత హుషారుగా కనిపించింది. చిలమత్తూరు మండలం నుండి దాదాపు వందకు పైగా వాహనాల్లో కొడికొండ చెక్‌పోస్టుకు చేరుకుని అక్కడి నుండి లోకేష్ పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నందీశ్, శ్రీదేవి, అంజినప్ప, కొల్లకుంట అంజి, గంగాధర్, బాలాజీ, ముద్దన్న, బ్రహ్మ, అశ్వర్థప్ప, ఎన్‌బికె సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో రక్తహీనత లోపాన్ని తగ్గించేందుకే రాగిజావ పంపిణీ

**మొదటి పేజి తరువాయి...** మూడు రోజులపాటు 1,46,744 మంది విద్యార్థులకు జగనన్న గోరుముద్ద మెనూతోపాటు ఈ రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన రోజులలో విద్యార్థులకు చిక్కీలు అందించడం జరుగుతుందన్నారు. ఆర్.జె.రత్నాకర్ మాట్లాడుతూ, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ తరఫున తాము కూడా ఓ బృహత్త కార్యక్రమంలో భాగస్వాములు కావడం చాలా సంతోషంగా ఉందని, బాబా భక్తులు కూడా ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చేయూతను అందించడాన్ని హర్షిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎపి ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని, పిల్లలకు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని కొనియాడారు. మోడల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థిని ధనుశ్రీ మాట్లాడుతూ, సిఎం సార్ రాగిజావ చాలా బాగుంది. గోరు ముద్ద పథకం ద్వారా 15 రకాల ప్రత్యేక వంటకాలతో రుచికరమైన భోజనం పెడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపింది. నాడు నేడు పథం ద్వారా పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధిపరచడంతో పాటు విద్యార్థినుల కోసం మరుగుదొడ్లు కట్టించడం, సానిటరీ నాప్‌కిన్స్‌ను అందిస్తుండడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. మధ్యతరగతి కుటుంబ నుండి వచ్చిన తాను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నందుకు గర్విస్తున్నాను సార్ అంటూ ఆనందంవ్యక్తం చేసింది. జగన్ మామయ్య! నేను కన్నాను... నేను విన్నాను... నేను ఉన్నాను... అని చెప్పిన విధంగానే ప్రజలు కోరుకునేలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి, ఎంపిడిఓ సిద్ధా రెడ్డి, ఎంపిపి గాయత్రి, జడ్పిటిసి గంగాదేవి, సర్పంచ్ రాధ, మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ వీరాంజినేయులు, షాన్‌షేట్, హెచ్ఎం చెన్నక్రిష్ణారెడ్డి, ఎడి-1 నాగరాజు, ఎడి-2రామకృష్ణ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పంటలు బాగా పండాలి... సర్వశుభాలు కలగాలి...

**- మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి**


మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తిరూరల్, మార్చి 21, ప్రభాతవార్త** శోభకృత్ నామసంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా పండి...సర్వశుభాలు కలగాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదలచేస్తూ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుందరికీ మంచిజరగాలని, గ్రామాల్లోప్రతి ఇల్లు కళకళలాడాలని, మన సంస్కృతీ సాంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని పల్లె రఘునాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శోభకృత్ నామసంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ పండుగలను సాంప్రదాయ బద్ధంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని కోరారు.

# రాగిజావ ప్రారంభోత్సవం


ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతున్న దృశ్యం

**బెలుగుప్ప, మార్చి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలో నక్కలపల్లి, కాలువ పల్లి, అనిమిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లోచదివే పేద విద్యార్థులకు మంగళ వారం రాగి జావను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిమల్లారెడ్డి మాట్లాడుతూ.. జగన్ గోరుముద్ద భాగంలో వారంలో మూడు రోజులు రాగి జావను పేద పిల్లలకు అందిస్తామని, పేద పిల్లలకు పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశృల్దారు ఈశ్వరయ్యశెట్టి నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధులకు టీకాలు


గాలికుంట వ్యాధి టీకాను వేస్తున్న పశువైద్యాధికారి

**బెలుగుప్ప, మార్చి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నక్కపల్లి గ్రామంలో మంగళవారం డాక్టర్ పశువైద్యాధి కారి రమేష్, కళ్యా ణదుర్గం పశు వైద్యంకు సంబం ధించిన సహాయ సంచాలకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంట వ్యాధి నివారణకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం సహాయ సంచాలకులు శ్రీనివాసగుప్తామాట్లాడుతూ.. మండలంలో ఉండే పశువులకు ఈనెల 31వతేదిన గాలికుంటవ్యాధి నివారణటీకాలు వేయించాల ని, ప్రతిఇంటివద్ద ఉన్న పశువులకు గ్రామాల్లో పని చేసే పశువైద్యాధికారులు టీకాలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలు


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్ కుమారుడు చిన్నారి నారా దేవాన్ ష పుట్టినరోజు వేడుకలను మాజీశాసనసభ్యులు ఉన్నం హనుమంత రాయ చౌదరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డిటి ఆసుపత్రి, పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ అన్న క్యాంటీన్-1 అన్న క్యాంటీన్-2 వద్ద టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో నారా దేవాన్ ష పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేసి అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్జి శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర మాజీ లీడ్‌క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డికె రామాంజినేయులు, గరికపాటి సురేష్, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, కంబదూరు మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మాజీ అక్కమ్మ గార్ల ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందప్ప, మల్ప్లి నారాయణ, పాపంపల్లి గద్దం రామాంజినేయులు, కునే సాయినాథ్; మాజీ ఎంపిటిసి ఓబుగానిపల్లి రాము, ఇటుకల రామాంజినేయులు, ములకనూరు కిష్టప్ప, ఎరుకుల నాగరాజు, చంద్ర, బుజ్జి, గోళ్లరాము, మాగం ఈరన్న, దురదకుంట డ్రైవర్ శ్రీరాములు, మంజు, పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు తరలివెళ్ళినా నాయకులు

**పుట్టపర్తిటౌన్,మార్చి 21, ప్రభాతవార్త**

యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న తెదేపా జాతీయప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుకు స్వాగతం పలకడానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం, పులగంపల్లికి మధ్యాహ్నం 02:30 గంటలకు పాదయాత్ర అడుగిడుతున్న సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సారథ్యంలో భారీగా తరలివెళ్ళారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల నుండి ద్విచక్రవాహనాల ద్వారా బయలుదేరి వెళ్ళారు. వందల సంఖ్యలో ద్విచక్రవాహనంల్లో ఉత్సాహంగా పార్టీ జెండాలతో వెళ్ళారు. సమ్మతి, అసమ్మతి అనే భేదాలులేకుండా నాయకులందరూ నారా లోకేష్ దృష్టిలో పడడానికి కొంత మంది నాయకులు పోటీ పడి మరి తమ అనుచరులతో ర్యాలీకి తరలివెళ్ళారు.

# యుగళం పాదయాత్రలో సంగా సుధాకర్


నారాలోకేష్‌తోపాటు పాదయాత్రలో పాల్గొన్న సంగాసుధాకర్

**పుట్టపర్తిరూరల్, మార్చి 21, ప్రభాతవార్త** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోకి అడుగిడిన నారాలోకేష్ యువగళం పాదయాత్రకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి అసంఖ్యాకంగా టిడిపి వర్గాలు తరలివెళ్ళాయి. మంగళవారం సాగిన పాదయాత్రకు యువనేత సీనియర్ నాయకుడైన సంగా సుధాకర్ పలువాహనాల్లో తన అనుచరులతో తరలివెళ్ళి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో పాదయాత్ర అడుగిడగానే పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ప్రారంభం నుండి విడిది ప్రాంతం చేరే వరకు యువనేత నారాలోకేష్ వెంబడి నడిచారు. ప్రస్తుతం లోకేష్ యువగళం పాదయాత్ర పార్టీ శ్రేణులలో నూతనోత్తేజాన్ని నింపిందని సుధాకర్ అన్నారు. విరామం తరువాత చేపట్టే యువగళం పాదయాత్రకు నియోజకవర్గం నుండి అసంఖ్యాకంగా పార్టీ శ్రేణులు తరలివెళ్ళి పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయనకోరారు.


నారాలోకేష్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న సంగా సుధాకర్

# మనకు ప్రజా జాతీయ వాదం అవసరం

**మొదటి పేజి తరువాయి...** ఇదే రకంగా దెబ్బతిన్నాయని తెలిపారు. మనువాద విధానాలు మైనార్టీ మతాలపై దాడే కాకుండా హిందూ మతంలోని మహిళల స్వేచ్ఛా హక్కులపై దాడి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. బిజెపి ఇప్పటికే గర్భ్ సంస్కార్ పేరుతో పెద్ద ఎత్తున ప్రచారాన్ని సాగిస్తోందన్నారు. మహిళ గర్భంతో ఉన్న సమయంలో పురాణాలు, ఇతిహాసాలు వినిపిస్తే సాంస్కరవంతులైన పిల్లలు పుడతారని ప్రచారం చేస్తోందన్నారు. అలాగేతే వైద్యులు గర్భంతో నున్న మహిళలకు వైద్య విజ్ఞానాన్ని అందిస్తే పుట్టకతోవిజ్ఞానవంతులుగా పుడతారా అని ప్రశ్నించారు. ఇలాంటి అశాస్త్రీయమైన విధానాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇంతగా సంస్కృతి గురించి మాట్లాడే బిజెపి ఈ ఏడాది ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో సాంస్కృతిక రంగానికి కేటాయించిన బడ్జెట్ కేవలం 0.57 శాతం మాత్రమేనని చెప్పారు. అదే చైనాలో నాలుగు శాతం, యుఎస్‌ఎలో ఏడు శాతం కేటాయించడం జరిగిందన్నారు. దీనిపై పార్లమెంట్ సభ్యులు ప్రశ్నిస్తే విద్యా, వైద్యానికి కేటాయింపులు జరపాల్సి ఉన్నందున దీనికి తగ్గించాల్సి వచ్చిందని బిజెపి చెబుతోందన్నారు. ఆ రంగాల కేటాయింపులు చూసినా నామ మాత్రంగానే నిధుల కేటాయింపులున్నాయని చెప్పారు. ఏది ఏమైనా ప్రజల మధ్య ఐక్యతను పెంచేటువంటి ప్రజా జాతీయవాదం చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, కేంద్ర స ఆహితీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్‌కొండయ్య, పిపి హరినాథ్‌రెడ్డి, సింగమనేని స్మారక కమిటీ సభ్యులు డాక్టర్‌ప్రగతి, డాక్టర్ ప్రసూన, సావిత్రి, సత్యబోసు, నల్లప్ప, వి.రాంభూపాల్, రెడ్ సంస్థ భానుజ, ఎల్‌కెపి కార్యదర్శి పద్మజ తదితరులు పాల్గొన్నారు.


సభకు హాజరైన సబికులు

# నారా లోకేష్ యువగళం పాదయాత్రకు జననీరాజనం


మిట్టపల్లి వంతెన వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న లోకేష్

**మొదటి పేజి తరువాయి...** పులగంపల్లి గ్రామ శివార్లలో లోకేష్‌కు అపూర్వస్వాగతం లభించింది. ఈ సందర్భంగా పల్లె ఆయనకు గజమాల వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. కదిరి-హిందూపురం ప్రధాన రహదారి మొత్తం లోకేష్‌పై పూల వర్షం కురిపించి బాణాసంచ కాల్చుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, బికే పార్థసారథి, మాజీ ఎంపి నిమ్మలకిష్టప్ప, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, సవితమ్మ, వడ్డె వెంకట్, బివి వెంకటరాముడులు ఆయనతో మమేకమై టిడిపిలో కొత్త జోష్‌ను నింపారు. ఈ సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వారసుడు లోకేష్‌బాబును చూడ్డానికి జనం ఎగబడ్డారు. మరీ ముఖ్యంగా మహిళలు ఆయనకు మంగళహారతులు పట్టి ఆయనతో పాటు ఫోటోలు దిగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పుట్టపర్తి, ఓడీచెరువు మండలంలో చేస్తున్న పాదయాత్ర 49వ రోజుకు చేరుకుంది ఇప్పటి వరకూ 625 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజలు, రైతులు, పలు వర్గాలకు చెందిన వారితో మమేకమై వారి కష్టనష్టాలను తెలుసుకుని సరికొత్త ఒరవడికి లోకేష్‌బాబు శ్రీకారం చుట్టినట్లు పలువురు మేదావులు, రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. మరీ ముఖ్యంగా పులగంపల్లి నుంచి మిట్టపల్లి, వణుకువారిపల్లికి వరకూ 5 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి విడిదికేంద్రంలో విశ్రాంతి తీసుకున్నారు. గతంలో నాయకులు చేసిన పాదయాత్రకు భిన్నంగా కరువు ప్రాంతమంగా పేరున్న కదిరి, పుట్టపర్తి నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర చరిత్రలో ఒక ముఖ్యగట్టంగా మిగిలిపోయిందని ఈ ప్రాంత వాసులు చర్చించుకుంటున్నారు. అలాగే రాజకీయ విశ్లేషకులు, మేధావులు యువగళం పాదయాత్రకు ఇంత పెద్ద స్థాయిలో ప్రజలు ఇస్తున్న ప్రతిస్పందన అధికార పార్టీ నేతలకు అల్టిమేటంగా తయారైందని చర్చించుకోవడం కొసమెరుపు.

04ATP13_04ATP13.qxd 21-03-2023 PM 10:30 Page 1



# విజయం సాధించిన వారికి లోకేష్ ప్రశంసలు




పట్టభద్రుల ఎమ్మెల్సీలను సన్మానిస్తున్న నారా లోకేష్

**అనంతపురం, మార్చి 21 ప్రభాతవార్త బ్యూరో**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన రాంగోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గెలుపుకు సహకరించిన వారందరికీ అభినందనలు తెలిజేశారు. అదే విధంగా ఎమ్మెల్సీలను ఘనంగా సత్కరించారు.

# ప్రజలందరికీ శ్రీశోభాకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, మార్చి 21 ప్రభాతవార్త**

శ్రీ శోభాకృత్ నామ సంవత్సరం సందర్భంగా నియోజకవర్గప్రజలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది, తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలికి తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

దోహద పడదామని వారు ఆకాంక్షించారు. శోభాకృత్‌నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభ్రాలు జరగాలని, సంవృద్ధిగా వానలు కురవాలని, పంటలు భాగా పండాలని రైతులకు మేలు కలగాలని అన్ని వృత్తుల వారు ఆనందంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇళ్లు కలకలలాడాలని, మన సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని పేర్కొన్నారు.

# కష్ట కాలంలో రైతన్నలకు అండగా ఉందాం..

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పంట నష్ట వివరాలను సీఎం గజన్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, మార్చి 21 ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా అకాల వర్షాలకు వడగండ్లకు పంట నష్టంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నివేదిక అందించార. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పంట నష్టం జరిగిన విషయాన్ని ఆమె క్లుప్తంగా తెలిపారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించడమే కాదు.. రాష్ట్రంలో ఇంకా ఎక్కడ పంట నష్టం జరిగిందో తెలుసుకుని వేదిక ఇవ్వాలని కోరారు. అంతేకాదు రైతన్నలకు ఇటువంటి కష్ట కాలంలో మనం అండగా ఉండాలని కూడా ఆయన చెప్పినట్లు ఎమ్మెల్యే జొన్నలగ్గ పద్మావతి తెలిపారు.

# త్వరితగతిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై పలువురు బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు
- హౌసింగ్ సిబ్బంది అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ




ఇంజనీరింగ్ అసిస్టెంట్లుపై ఫిర్యాదు చేస్తున్న లబ్దిదారులు, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**గోరంట్ల, మార్చి 21 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేయాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం గోరంట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశభవనంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విఆర్‌ఒలు, సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ ప్రజాప్రతినిధులతో, మండల పరిషత్ కార్యాలయం సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్దిదారులకు సంబంధించి బిల్లులు అప్‌లోడ్ చేయడం మరియు చిన్న చిన్న సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని లబ్దిదారులను హౌసింగ్ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని లబ్దిదారులతో ప్రతి బిల్లుకు ముడుపులు చెల్లిస్తేనే బిల్లు పెడతామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు కూడా ఎమ్మెల్యేకు వివిధ సమస్యలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యంపై హౌసింగ్ సిబ్బంది నిర్లక్ష్యంపై వివరించారు. దీంతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎవరి మాట వినడంలేదని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఇలాగే నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే సూచించారు. పది రోజుల లోపు మండలంలోని హౌసింగ్ సమస్యలను పరిష్కరించాలని హెచ్చరించారు. మండలంలో 2721 గృహాలు మంజూరయ్యాయని 128 ప్రారంభ ం కాలేదని 415 ఇళ్లు ఇంకా ప్రారంభం కాలేదని, 796 ఇళ్లు పునాదుల్లోనే వున్నాయన్నారు. రూమ్ ప్లేవర్‌లో 361, ప్రూఫ్‌కాస్ట్ 256, 741 గృహాలు పూర్తి అయ్యాయని హౌసింగ్ డిఇ నాగరాజు ఎమ్మెల్యేకు వివరించారు. తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడిఒరఘునాథ్‌గుప్తా, హౌసింగ్‌డిఇ నాగరాజు బాధ్యతగాతీసుకుని ప్రతిఒక్కరిని పాల్‌అప్ చేయడంతోపాటు గృహనిర్మాణాలను 10రోజుల్లో పూర్తిఅయ్యేందుకుచూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈసమావేశంలో ఎంపిపి ప్రమీలమూర్తి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్, రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్‌రెడ్డి, జెడ్‌పి కోఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, మార్కెట్‌యార్డుచైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, సర్పంచులు సరోజానాగే నాయక్, ఉపసర ్పంచు రాజారెడ్డి, ప్రభాకర్‌రావు, అశ్వర్థరెడ్డి, నర్సిరెడ్డి, వాసుదేవనాయక్, బుల్లెట్ బాబు, ఆంజనేయులు, ఆది, శ్రీరాములు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల ఆరోగ్య రక్షణే సిఎం జగన్ లక్ష్యం

## విద్యార్థులకు రాగి జావ పంపిణీలో ఎంపిటిసి సందీప్ యాదవ్.....

**అనంతపురం రూరల్,మార్చి21 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఆరోగ్య రక్షణే సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పాపంపేట ఎంపిటిసి 1 సందీప్ యాదవ్ తెలిపారు. జగనన్న గోరు ముద్దలో మరో పోషకాహారంలో భాగంగా మంగళవారం ఉదయం అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందివ్వ డానికి తయారు చేసిన రాగి జావను రుచి చూచి అనంత రం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యచించే విద్యార్థులకు పౌష్టికాహారం అంది వడంతో పాటు విద్యార్థులకు ఐరన్ కాలుష్యం వంటి పోషకాలు అందించి విద్యార్థులలో



విద్యార్థులకు రాగి జావ అందిస్తున్న ఎంపిటిసి సందీప్ యాదవ్.

రక్తహీనత,పోషకాల లోపాన్ని నివారించేందుకు వారంలో మూడు రోజులు మంగళవారం, గురువారం,శనివారం బెల్లంతో కూడిన రాగి జావను విద్యార్థులకు అందివ్వడం జరుగుతుంద న్నారు. అదే విధంగా మిగిలిన మూడు రోజులు వేరుశెనగ బెల్లంతో కూడిన చిక్కిలను విద్యార్థులకు అందివ్వడం జరుగుతుంద న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జగనన్న ఎనలేని కృషి చేస్తున్నారని విద్యార్థులందరు వీటి సద్వినియోగం చేసుకుని బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం

## - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న విసి రంగ జనార్ధన్

**అనంతపురం సిటీ, మార్చి 21 ప్రభాతవార్త**

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడుతాయని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియు పరిధిలోని టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బందితోపాటు విద్యార్థులకు వార్షిక అథ్లెటిక్ మీట్‌ను మంగళవారం నిర్వహించారు. జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఫిజికల్ డైరెక్టర్ భోజిరెడ్డి, ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమానికి విసి రంగ జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల నుంచి తొలుత గౌరవ వందనాన్ని స్వీకరించి జ్యోతి ప్రజ్వలన చేపట్టి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల విద్యార్థుల్లో మానసిక ఎదుగుదల చురుకుగా ఉంటుందన్నారు. అంతేకాకుండా సోషియల్ స్కిల్స్ కమ్యునిటీ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటారని, టీం వర్క్ మెలుకువలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా టీచింగ్ స్టాప్‌మెన్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచిన శశిధర్, రెండో స్థానంలో నిలిచిన శివకుమార్, 3వ స్థానంలో నిలిచిన శ్రీనివాసులు, టీచింగ్ స్టాప్ ఉమెన్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచిన భవాని, రెండో స్థానంలో నిలిచిన విశాల్, మూడవ స్థానంలో నిలిచిన మాధవిలతోపాటు విజేతలుగా నిలిచిన విద్యార్థులను విసి రంగ జనార్ధన్ అభినందించి మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో రెక్టారు విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్‌లతోపాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అక్కమాంబ జాతర రోజు (గురువారం) పెద్ద ఎత్తున అన్నదానం

## - సోమవారం అమ్మవారి దర్శనం అనంతరం ఏర్పాట్లు పరిశీలించిన జికె కృష్ణమూర్తి



ఆలయ సిబ్బందితో మాట్లాడుతున్న జికె.కృష్ణమూర్తి

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజల ఆరాధ్య దైవం శ్రీ అక్కమాంబ అమ్మవారి జాతరకు వచ్చే ప్రతి భక్తుడికి భోజనం అందేలాచూడాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త జికె.కృష్ణమూర్తి అన్నారు. సోమవారం ఆయన అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం ఆయన ఏర్పాట్లు చేస్తున్న అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో గత రెండు సంవత్సరాల నుంచి వేలాది మందికి అన్నదానం చేసే అదృష్టం దక్కిందని, ఈ కార్యక్రమం త్రపి జాతరకు ఇలాగే కొనసాగుతూ ఉంటుందని, అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా అన్నదానం చేయడానికి ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ, భక్తులతో అన్నదాన కార్యక్రమంపై పలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతఖర్చు అయినా పర్వాలేదు నాణ్యమైన ఆహారం ప్రతి భక్తుడికి అందేలా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు. బెంగుళూరుకి తిరిగి పయనమయ్యారు. ఉదయం 10 గంటలకు జికె.కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు అందరూ అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించాలని జికె.కృష్ణమూర్తి కోరారు.

# పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

## - మాజీమంత్రి శైలజానాథ్



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న మాజీమంత్రి శైలజానాథ్

**పుట్లూరు, మార్చి 21 ప్రభాతవార్త**

అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని మాజీమంత్రి శైలజానాథ్ పేర్కొన్నారు. మండలంలోని కడవకల్లు, దోసలేడు, చెర్లోపల్లి, మడ్డిపల్లి, నారాయణరెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పంటలు నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అంతేకాకుండా కౌలు రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని వారందరికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, విష్ణునారాయణ, దాదాగాంధీ, ప్రసాద్, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసే పర్వదినం ఉగాది

## - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్




**శ్రీసత్యసాయిజిల్లా,మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసే పర్వదినం ఉగాది అని శ్రీసత్యసాయి జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉగాది ఎంతో గొప్ప పండుగ అని షడ్రుచులతో తీపి(మధురం), పులుపు(ఆమ్లం), ఉప్పు(లవణం), కారం(కటు), చేదు (తిక్త), వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకమని, సంవత్సరం పొడవునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాదిపచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. ఈ తెలుగు సంవత్సరం ప్రతి కుటుంబాల్లో అందరికీ పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఇల్లు, సంక్షేమ సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని, పల్లె సీమలు, పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకలలాడాలని ఆకాంక్షించారు.

# పేదల ఉసురు తగిలితే నామరూపాలుండవ్..

- గత ప్రభుత్వ హయాంలో 90 శాతం ఇళ్లను పూర్తి చేశాం- వైకాపా వచ్చి నాలుగేళ్లు అవుతున్నా 10 శాతం పూర్తి చేయలేదు- కనీసం మౌలిక వసతులు కల్పించడంలో విఫలం- అర్హులైన లబ్దిదారులను తొలగించడం సబబు కాదు - వైసీపీ నేతలు ఇండ్లు కొట్టేసే ప్రయత్నం - వైకాపా సర్కారుపై ధ్వజమెత్తిన నారా లోకేష్



టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న నారా లోకేష్

**కదిరి, మార్చి 21 ప్రభాతవార్త**

గత సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన లబ్దిదారుల ఇళ్లను మంజూరు చేసి కట్టించే బాధ్యత తామే తీసుకుంటామని ప్రగల్బాలు పలికిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందజేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, పేదల ఉసురు తగిలితే నామరూపాలు ఉండవని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. మంగళవారం యువగళం పాదయాత్ర ఆర్డిఓ కార్యాలయం నుంచి సాగింది. నారా లోకేష్ పాదయాత్రకు తెలుగుదేం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సంఘీభావం తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకుటూ ఆయనముందుకు సాగారు. అనంతరం గట్లు వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు తమ గోడును నారా లోకేష్ ముందు వెళ్లబోసుకున్నారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ.. గెలిచిన వెంటనే ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారని, ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిన ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వకుండా పలు నిబంధనలను పెట్టి పేద వారిని అడుగడుగునా వైకాపా సర్కారు వేదిస్తోందని విమర్శించారు. పట్టణ పేద వాడి సొంత ఇంటి కళను సాకారం చేయాలన్న దృఢ సంకల్పంతో అప్పటి టిడిపి ప్రభుత్వం టిడ్కో నేతృత్వంలో జిపిఎస్-3 తరహాలో మూడు రకాల ఇళ్లు నిర్మించి పూర్తిగా షేర్‌వాల్ టెక్నాలజీతో ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. పారదర్శకతతో ఇళ్లను కేటాయించి వారికి ఇంటి పత్రాలను కూడా అందజేశామన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక టిడిపి పాలనపై ద్వేశంతో పేదల కోసం కట్టిన ఇళ్లను వారికి ఇవ్వకుండా చేయడం దుర్మార్గమన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కదిరిలో సుమారు 205 కోట్ల రూపాయలతో గట్లు వద్ద 1104 టిడ్కో ఇళ్లు నిర్మాణం చేపట్టామని, 90 శాతం పనులు కూడా పూర్తి చేశామన్నారు. మిగిలిన 10 శాతం పనులు మౌలిక సదుపాయాలు గత నాలుగేళ్లుగా కల్పించకుండా వైకాపా ప్రభుత్వం పేదలకు ఇబ్బందులకు గురి చేస్తోందని దుయ్యబట్టారు. నిజమైన లబ్దిదారులను తప్పించి వైకాపా నేతలు ఇళ్లుకొట్టేసే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. సెంటు స్థలం పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని వైకాపా నాయకులు దోచుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. తక్షణమే మిగిలిన పనులు పూర్తి చేసి పేదల సొంతింటి కలలు సాకారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి నుంచి పాదయాత్రను కొనసాగించారు. రూరల్ మండల పరిధిలోని అలిపూర్ తాండా వద్ద మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ముత్యాల చెరువు గ్రామ పంచాయితీ వరకు పాదయాత్ర సాగి అనంతరం పుట్టపర్తి నియోజకవర్గంలోకి ప్రవేశించింది. అంతకు ముందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు చిరంజీవిరావు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, శ్రీకాంత్ చౌదరిలను ఘనంగాసన్మానించారు. శాసనమండలిలో వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గట్టిగా పోరాడాలని సూచించారు. పాదయాత్రకు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధిలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అత్తారుచాంద్ బాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ స్తంభించడానికి కేంద్ర ప్రభుత్వమే కారణం

- ప్రజా స్వామ్యాన్ని కాపడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది
- ప్రతిపక్షాలు అన్యాయాన్ని ప్రశ్నిస్తే సిబిఐ, ఇన్‌కం ట్యాక్స్, ఈడి దాడులు
- జీవో నెంబర్ 1 ను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి
- విలేకర్ల సమావేశంలో కేంద్ర సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

**కదిరి, మార్చి 21 ప్రభాతవార్త**

దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్‌లో చర్చించకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ సమయాన్ని వృథా చేస్తున్నారని పార్లమెంట్ స్తంభించడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వమే కారణమని కేంద్ర సిపిఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు చర్చింకుండాన ఇరంతరం పార్లమెంట్‌ను వాయిదా వేస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రశ్నిస్తే సిబిఐ, ఇన్‌కం ట్యాక్స్, ఈడీ దాడులు జరిపిస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం విడ్డూరంగా అభ్యంతరకరంగా ఉందని విమర్శించారు. పార్లమెంట్‌ను సజావుగా నడిపించాల్సిన బిజెపి పార్టీనే పక్కదోవ పట్టిస్తోందని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వహించాలన్నారు. ప్రజల సొమ్మును కాజేసిన అదాని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాయింట్ పార్లమెంట్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థలను వాడుకుంటోందని ఆరోపణలు గుప్పించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో పూర్తి స్థాయిలో వైఫల్యం చెందారని ఆరోపణలు గుప్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశ్శారు. జీఓ నెంబర్ 1ను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందని గుర్తు చేశారు. ఇష్టాను సారంగా వైకాపా సర్కారు వ్యవహరిస్తోందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. అకాల వర్షంతో ఆరు గాలం పండించిన పంటలు పూర్తిగా నీటి పాలు అయ్యాయని దీంతో పెట్టుబడి రాక అప్పులపాలై రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంట నష్ట పరిహారం రైతులకు అందజేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆయన అకాల వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యంచెప్పారు. ప్రభుత్వంపై పోరాడి పరిహారం అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు జివిఎల్.నరసింహులు, బడా సుబ్బిరెడ్డి, సాంబశివ, బాబ్‌జాన్, జగన్‌మోహన్, ముస్తక్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండల ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు

## ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య.



**అనంతపురం రూరల్,మార్చి21ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలంలోని నాయకులకు, అధికారులకు, మిత్రులకు,కుటుంబ సభ్యులకు,పాత్రికేయులకు, సచివాలయ ఉద్యోగులకు,అదే విధంగా ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని రూరల్ మండల ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజల మొదటీ పండుగ ఉగాది పండుగనేని ఈ పండుగ అందరీ జీవితాల్లో ఆనందంతో పాటు ఆయురోగ్యాలను ఆ దేవుడు అందించాలని ఆకాక్షించడం జరుగుతుందన్నారు.

# రూరల్ మండల ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు

## కురుకుంట గ్రామ సీనియర్ నాయకుడు గొల్లపల్లి నరసింహరెడ్డి.

**అనంతపురం రూరల్,మార్చి21ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలంలోని నాయకులకు, అధికారులకు, మిత్రులకు, కుటుంబ సభ్యులకు,పాత్రికేయులకు, సచివాలయ ఉద్యోగులకు,అదే విధంగా ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని రూరల్ మండలం, కురుకుంట గ్రామ సినీయర్ నాయకుడు గొల్లపల్లి నరసింహరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల మొదటీ పండుగ ఉగాది పండుగనేని ఈ పండుగ అందరీ జీవితాల్లో ఆనందంతో పాటు ఆయురోగ్యాలను అందించాలని ఆకాక్షించడం జరుగుతుందన్నారు.

